సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ భవిత భద్రం

- కాంగ్రెస్‌కు ఓటేస్తే 3 గంటలు
- బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేస్తే 24 గంటల కరెంట్
- మద్దిరాల మండల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మద్దిరాల, నవంబర్ 14 : పుట్టిన బిడ్డ తల్లి ఒడిలో ఉంటే ఎంత భద్రంగా, హాయిగా ఉంటుందో అలాగే కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలో ఉంటేనే మన భవిష్యత్ బాగుంటుందని బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని చిననెమిల, గుట్టకాడితండా, మామిండ్లమడవ, తూర్పుతండా, జి కొత్తపల్లి, ముకుందాపురం, మద్దిరాల గ్రామాల్లో వాడవాడలా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పుడు అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమం ఇంతకు రెట్టింపుతో అమలు కావాలంటే కేసీఆర్ గెలవాలి. కేసీఆర్ గెలవాలంటే కారు గుర్తు మీద ఓటు వేయాలని సూచించారు. మూడోసారి అధికారంలోకి వస్తే రూ.400కే గ్యాస్ సిలిండర్, కేసీఆర్ ఆరోగ్య బీమా, సౌభాగ్యలక్ష్మి పేరుతో అర్హులైన మహిళలకు నెలకు రూ.3 వేలు అందివ్వనున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలో 11 వేల మందికి కల్యాణలక్ష్మి చెక్కులు అందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని చెప్పారు. మన సంక్షేమం కోసం ఆలోచన చేసిందెవరో గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. రైతాంగాన్ని ఆదుకోవాలనే సమున్నత లక్ష్యంతో 24 గంటల కరెంట్ ఇస్తూ ధరణి ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాలు పక్కాచేసి రైతు బంధుతో ఎకరానికి ఏడాదికి రూ.10 వేలు ఇస్తున్నట్లు వెల్లడించారు. మరోమారు అవకాశం ఇస్తే పంట పెట్టుబడి సాయం ఎకరాకు రూ.16 వేలు ఇవ్వనున్నట్లు వివరించారు. ఎన్నికలప్పుడు రంగుల జెండాలు ఏసుకొని వచ్చి అటు ఇటు ఎగిరే ప్రయత్నం తప్పా మళ్లా ఓడిపోతే ఐదేండ్లు కనపడని ప్రతిపక్ష నాయకులను ప్రజలు నిలదీయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్ఏ రజాక్, వైస్ జడ్పీటీసీ కన్న సురాంబావీరన్న, ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు దుగ్యాల రవీందర్‌రావు, మల్లు కపోతంరెడ్డి, ఆకుల ఉప్పలయ్యగౌడ్, సర్పంచులు సూరారపు గౌతమిరాజు, భూక్య లక్ష్మీవీరన్న, అక్కిరెడ్డి జ్యోతీ ఉపేందర్‌రెడ్డి, షేక్ ఇంతియాజ్ రజాక్, ఎంపీటీసీలు సుంచు అవిలయ్య, భూక్య పద్మావీరన్న, నాయకులు వెంకట్‌రెడ్డి, శిరంశెట్టి వెంకన్న, రావుల వెంకన్న, వడ్డాణం మధుసూదన్, మల్యాల నర్సయ్య, బీఎస్ ముదిరాజ్, మండల యువజన నాయకుడు మల్లు ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్దిరాల : చిననెమిల గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మద్దిరాల : మామిండ్లమడవ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గులాబీ శ్రేణులు, స్థానిక ప్రజలు

బీఆర్ఎస్‌లో చేరికలు

గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఉపేందర్

అర్వపల్లి, నవంబర్ 14 : నియోజక వర్గంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చేస్తున్న అభివృద్ధి పనులకు అండగా ఉండేందుకు జాజిరెడ్డిగూడేనికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో నలుగురి యాదగిరి, సతీశ్, నరేశ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్, కొప్పుల సోమిరెడ్డి, సర్పంచ్ కుంభం ఉషారాణి, నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు హరి ప్రసాద్, కొటమర్తి మల్లయ్య, వెంకన్న, పెద్ది శ్రీనివాస్, నాగరాజు, సురేశ్, రాజు, వీరసోములు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు అర్వపల్లి మండలంలో ఎమ్మెల్యే కిశోర్ ఎన్నికల ప్రచారం

అర్వపల్లి, నవంబర్ 14 : మండలంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కాసర్ల పహాడ్, కొమ్మాల, కోడూరు, లోయపల్లి, సూర్యనాయక్‌తండా, కోమటిపల్లి, నాణ్యతండా, తిమ్మాపురం గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

అభివృద్ధికి అండగా బీఆర్ఎస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తిరుమలగిరి, నవంబర్ 14 : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమానికి అండగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని తొండ గ్రామానికి చెందిన బీజేపీ సింగిల్ విండో డైరెక్టర్ భూతం రవీందర్‌తో పాటు యువజన నాయకులు భూతం ఉమేశ్, గొలుసుల మహేశ్, నీరటి ఉమేశ్, ఎర్ర గోళ్ల ప్రవీణ్, ఎస్‌కే నజీర్, రాకేశ్, గణేశ్, సందీప్, సోమేశ్ తదితరులు తిరుమలగిరిలోని నివాసంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత, మాజీ సర్పంచ్ గొలుసుల మల్లయ్య, గోపాల్ రెడ్డి, సురేందర్, త్రిశూల్ పాల్గొన్నారు.

పదేండ్ల అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే కిశోర్ సతీమణి కమల
- మోత్కూరులో మహిళా నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం

మోత్కూరు, నవంబర్ 14 : తుంగతుర్తి నియోజక వర్గంలో ఈ పదేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి కమల ప్రజలను కోరారు. మంగళవారం మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకులతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒకనాడు కరువు కాటకాలతో, రాజకీయ కక్షలతో ఉన్న తుంగతుర్తి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కిశోర్‌కుమార్‌దేనన్నారు. ఎస్సారెస్పీ కాల్వ ద్వారా కాళేశ్వరం జలాలు తీసుకొచ్చి నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో దాదాపు లక్ష ఎకరాలను సాగులోకి తెచ్చి కరువును పారదోలిన ఘనత సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని విన్నవించారు. అసంపూర్తి పనుల పూర్తికి అలాగే అభివృద్ధి వేగవంతానికి మరోమారు కారు గుర్తుకు ఓటేసి కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్పర్సన్ తీపిరెడ్డి సావిత్రీమేఘారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పనాలక్ష్మీనర్సింహారెడ్డి, జడ్పీటీసీ గోరుపల్లి శారదాసంతోశ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రుషిపాక లక్ష్మి, బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లం అనిత, రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు దబ్బెటి శైలజ, జంగ శ్రీను, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, కౌన్సిలర్లు వెంకన్న, వనం స్వామి, గుర్రం కవిత, విజయ, కట్ట ఇంద్రజ్యోతి, నాయకులు మర్రి అనీల్‌కుమార్, కమల, అనిత, కోమటి మత్స్యగిరి పాల్గొన్నారు.

పొడిచేడులో..

ఎమ్మెల్యే కిశోర్ గెలుపును కాంక్షిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు మండలంలోని పొడిచేడులో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మలి దశ ఉద్యమ అమరుడు కాసోజు శ్రీకాంతాచారి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకురాలు కాసోజు శంకరమ్మ, మండలాధ్యక్షుడు రమేశ్, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అలాగే ఆయా గ్రామాల్లో గ్రామ శాఖల అధ్యర్యంలో, మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కొణతం యాకూబ్‌రెడ్డి, తీపిరెడ్డి మేఘారెడ్డి, సర్పంచులు రాంపాక నాగయ్య, పేలపుడి మధు, డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, బొల్లేపల్లి వెంకటయ్య, మల్లం అనిత, ధనమ్మ, సైదులు, విష్ణు పాల్గొన్నారు.

తుంగతుర్తిలో ఎగిరేది గులాబీ జెండాయే

తుంగతుర్తి : తుంగతుర్తిలో ఎగిరేది గులాబీ జెండాయేనని బీఆర్ఎస్ నాయకుడు గోపగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని 231, 232 బూత్‌ల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గోపగాని రమేశ్‌గౌడ్, శ్రీకాంత్‌రాజు, వెంకన్న, వంశీగౌడ్ పాల్గొన్నారు.

మోత్కూరు : పాడిచేడులో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సతీమణి కమల

వర్ధమానుకోటలో ప్రచారం..

నాగారం : మండలంలోని వర్ధమానుకోట గ్రామంలో గల బూత్ నంబర్ 258లో బీఆర్ఎస్ మండల నాయకుడు ఈరేటి అంజయ్య యాదవ్ వాడ వాడలా తిరిగి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట వార్డు సభ్యుడు ఓర్సు ఎల్లయ్య, సీనియర్ నాయకుడు నోముల శ్రీనివాస్‌గౌడ్, కో-ఆర్డినేటర్ చిత్తలూరి యాదగిరి, బాణాల నారాయణ, యానాల వీరారెడ్డి, బుర్ర ఎల్లయ్య, సట్టు రామచంద్రు, నాగరాజు ఉన్నారు.

పర్సాయపల్లిలో..

అర్వపల్లి : తుంగతుర్తి ఎమ్మెల్యేగా గాదరి కిశోర్‌కుమార్‌ను మూడోసారి గెలిపించాలని కోరుతూ మండలంలోని పర్సాయపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పుల భరత్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ యుగేంధర్, మిర్యాల వెంకన్న, సుధాకర్, పుప్పాల ప్రభాకర్, కొప్పు కృష్ణ, తోట నర్సయ్య, చింతల లింగయ్య, అంకిరెడ్డి లింగయ్య, యాదగిరి, తొట్టె లింగయ్య, కీర్తి చిట్టిబాబు, రామన్న పాల్గొన్నారు.

తుంగతుర్తిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాగారం : వర్ధమానుకోటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు అంజయ్య

అర్వపల్లి : పర్సాయపల్లి ప్రచారంలో పాల్గొన్న నాయకులు

అడ్డగూడూరు : చౌళ్లరామారంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు